# కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 22 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 202, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు
### ఏపీ మహిళలకు చంద్రబాబు దీపావళి కానుక



**అమరావతి అక్టోబర్ 21(నిఘా న్యూస్):** ఏపీలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. దీపం ..మిగతా 2లో

## మూసీపై రేవంత్‌ది
## పూటకో మాట

మరోమారు విమర్శలు గుప్పించిన హరీశ్ రావు



2

## ఇంగిత జ్ఞానం లేని....
# కేంద్రమంత్రి బండి

బీఆర్ఎస్‌లో హరీశ్ రావు, కేటీఆర్, బీజేపీలో కిషన్ రెడ్డి, బండి, ఈటల ఆధిపత్యం కోసం ఒకరిపై ఒకరు పోటీ పడు తున్నారన్నారు

### ముఖ్యమంత్రిని కలిసి చర్చించే స్థాయిలో ఉన్న బండి రోడ్డెక్క డమేంటి?

కేంద్ర మంత్రి చేయల్సిన పనులు ఇవ్వేనా.. రోడ్డెక్కి ధర్నాలు చేయడం సబబేనా
కేంద్ర మంత్రి అని మరిచిపోయి సిగ్గు లేని విధంగా ప్రవర్తించారు
రేవంత్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా నిలుద్దాం
బండి సంజయ్‌పై కడియం ఘాటు విమర్శలు





2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత, ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత, దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్

**జనగామ అక్టోబర్ 21(నిఘా న్యూస్):** కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై ధర్నాలు చేస్తున్నారని జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చోవడం పద్ధతేనా అని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రేమ లేదని అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే, ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులు బాటు లేదని, సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉం దన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ ..మిగతా 2లో



## క్రిమినల్స్‌తో కాదు... బాధితులతో
# ఫ్రెండ్లీగా ఉండండి

దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది
రాష్ట్ర అభివృద్ధి లోనూ పోలీసులదే కీలక బాధ్యత
శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
అమర పోలీసులకు నివాళి అర్పించిన రేవంత్ రెడ్డి

విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు రెండు కోట్ల పరిహారం ఇస్తాము

**హైదరాబాద్ అక్టోబర్ 21(నిఘా న్యూస్):** శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. ..మిగతా 2లో

# అమరావతిలో శాశ్వత స్మారక స్థూపం



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కీలక పాత్ర
విధి నిర్వహణలో ఎంతోమంది ప్రాణాలు విడిచారు
పోలీస్ అమరులకు నివాళి అర్పించిన సీఎం చంద్రబాబు

**అమరావతి అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణకు ఏపీ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణగా నిలుస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడలో అమర వీరుల స్థూపానికి సీఎం చంద్రబాబు ఘన నివాళు లు అర్పించారు. ముందుగా ముఖ్యమంత్రితో పాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా ..మిగతా 2లో

## అన్ని నియోజకవర్గాల్లో...
# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్
మంచిరేవులలో శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి అక్టోబర్ 21(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు ఇక్కడ విద్య అందించనున్నారు. పోలీసులు, ఎక్సైజ్, ఫైర్, ఎస్‌పీఎఫ్ ఉద్యోగుల పిల్లలు ..మిగతా 2లో

## భారత్ దౌత్య వ్యక్తులను
# బెదిరిస్తున్న కెనడా
కెనడా తీరుపై మంత్రి జైశంకర్ అసహనం



భారత్‌కు చెందిన నేతలు, దౌత్యవేత్తలను బహిరంగంగా బెదిరిస్తున్నారని చెబితే వాక్ స్వాతంత్రం అంటారు. భారత హైకమిషనర్‌ను బెదిరించినా భావ ప్రకటనా స్వేచ్ఛ కింద పరిగణించాలని అంటున్నారు

**న్యూఢిల్లీ అక్టోబర్ 21(నిఘా న్యూస్):** భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన క్రమంలో తాజా పరిణామాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిం దని, అందుకే మన హైకమిషనర్‌తో పాటు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించామని చెప్పారు. ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వ హించిన సదస్సులో పాల్గొన్న ఆయన ఆ దేశంతో సంబం ధాలను ప్రస్తుతం అంచనా వేయడం కష్టమేనన్నారు. 'పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరింది. అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసం హరించుకోవడాన్ని ఎంచుకున్నాం. దౌత్యవేత్తల సంక్షేమం, భద్ర తకు సంబంధించి కెనడాలో ఏం జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కెనడాకు ..మిగతా 2లో

# రేవంత్ పదవి ఊడితే బండికి ఎందుకు బాధ?

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం
సుప్రీంకోర్టు కేసును తిరస్కరించలేదు.. దీనిపై న్యాయ పోరాటం ఉధృతం చేస్తాం
బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే.. విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకోం
మీడియా సమావేశంలో కేటీఆర్



**హైదరాబాద్ అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్, పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి, ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ..మిగతా 2లో



2

## గ్రూప్-1 పరీక్షల్లో
# జోక్యం చేసుకోలేం
మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ



బెదిరింపు కాల్స్ చేసే
# వారికి జీవిత ఖైదు!
విమానయాన భద్రతలో ప్రభుత్వం రాజీ పడదు
విమానయాన చట్టాల సవరణకు యత్నం
కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

2

## వైఎస్ ఆశయాలకు
# తూట్లు పొడిచిన జగన్
బీజేపీకి దత్తపుత్రుడుగా మారిన జగన్
మీడియా సమావేశంలో షర్మిల విమర్శలు



**విజయవాడ అక్టోబర్ 21(నిఘా న్యూస్):** మోడీకి అసలుసిసలు వారసుడు జగన్ అని, అందుకే చెట్టపట్టాలేసుకుని తిరిగాడని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీని వ్యతిరేకిస్తే, అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యాడని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ..మిగతా 2లో



2

## సియోల్‌లో
## మంత్రుల బృందం
# పర్యటన
చెత్త తరలింపు, విద్యుత్ ఉత్పత్తిపై పర్యటించిన జీహెచ్ఎంసీ బృందం

## మూసీపై రేవంత్‌ది పూటకో మాట

హైదరాబాద్ అక్టోబర్ 21 (నిఘా న్యూస్): మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కోసం ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రూ. లక్షా 50 వేల కోట్లు ఎవరన్నారంటూ రేవంత్ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా రూ. లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూటీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తాం. తెలంగాణ ప్రజల తరుపున నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

## ఇంగిత జ్ఞానం లేని కేంద్రమంత్రి బండి

మొదటి పేజీ తరువాయి...

మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత, ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత, దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. 10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు, బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారంగ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళన లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద బండిసంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి కేంద్రమంత్రిని తరలించారు.

## అన్ని నియోజకవర్గాల్లో... యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్

మొదటి పేజీ తరువాయి...

ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలోనే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేశామన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గత ప్రభుత్వం పార్టీ కోసం పోలీసులను ఉపయోగించుకుంది తప్ప.. ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో యువత శ్రేయస్సు కోసం మొదటిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు.

## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

న్యూఢిల్లీ అక్టోబర్ 21(నిఘా న్యూస్): తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏ విధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది.

# క్రిమినల్స్‌తో కాదు... బాధితులతో ఫ్రెండ్లీగా ఉండండి

మొదటి పేజీ తరువాయి...

అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహారించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని, అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## అమరావతిలో శాశ్వత స్మారక స్థూపం

మొదటి పేజీ తరువాయి...

నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150 కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం. సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి, సీసీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేక పోయారు..సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20 కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేక పోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి' అని చంద్రబాబు సూచించారు. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు నివాళులు అర్పిస్తున్నా. శాంతిభద్రతల కోసం వారు అహర్నిశలు కృషి చేస్తున్నారు. సంఘ విద్రోహ శక్తులపై పోరాడిన ఉమేశ్ చంద్ర, వేదవ్యాస్ లాంటి పోలీసులు ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది. వారి స్ఫూర్తి ప్రతి పోలీసులో ఉంది. దేశానికి, రాష్ట్రానికి ఈ శాఖ చాలా కీలకం. రాత్రి, పగలు తేడా లేకుండా పని చేస్తారు. పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకుంది. 24 గంటలూ పని చేసే ఏకైక శాఖ పోలీసు శాఖ. వారికి పండగలు ఉండవు, ఎప్పుడూ విధుల్లోనే ఉంటారు. తిరుమల బ్రహ్మోత్సవాలు, దుర్గమాత ఉత్సవాలు, విజయవాడ విపత్తులో పోలీసుల పాత్ర అభినందనీయం. భారతదేశంలోనే ఏపీ పోలీసు వ్యవస్థ ఒక బ్రాండ్ అయిపోయిందన్నారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు చేస్తున్నారు. ప్రతి కేసును సవాల్‌గా తీసుకుంటాం.. ఛేదిస్తాం. ఆడబిడ్డలు ట్రాప్‌లో పడొద్దు. నేరస్థులకు చట్టపరమైన శిక్షపడేలా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. పిల్లలను తల్లిదండ్రులు కంట్రోల్ చేయాలి. హిందూపూర్ గ్యాంగ్ రేప్, కడపలో యువతి హత్య కేసులో నేరస్థులకు కఠిన శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆడబిడ్డల రక్షణే ప్రభుత్వ లక్ష్యం. రానున్న రోజుల్లో కానిస్టేబుల్ నియామకాలు చేపడతాం. ప్రతి ఏటా రూ.20 కోట్లు పోలీసు శాఖకు అందిస్తాం. రానున్న రోజుల్లో అమరావతిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుందాం. అమరావతిలో శాశ్వత అమరవీరుల సంస్మరణ స్థూపం ఏర్పాటు చేస్తానని అన్నారు. రాయలసీమ ఫ్యాక్షనిజం, విజయవాడ రౌడీయిజం అణచివేసిందే పోలీసులే. ఇకపై రాష్ట్రంలో జీరో క్రైమ్ నమోదు కావాలి. శాంతి, భద్రతలు మొదటి ప్రాధాన్యతగా పనిచేయాలి. ఎవరైనా నేరం చేయాలనే ఆలోచన వస్తేనే భయపడాలి. పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చాం. వారికి కావాల్సిన సదుపాయాలు అన్నీ సమకూర్చాం. సవాళ్లను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం. నేను మొద ట్నుంచీ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టా. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నేరస్థులు లేటెస్ట్ టెక్నాలజీ వాడుతుంటే పోలీసులు పాత టెక్నాలజీ వాడుతున్నారు. ప్రభుత్వం పోలీస్ వ్యవస్థపై దృష్టి పెడుతోంది. ఇకపై టెక్నాలజీ పరిజ్ఞానం అందిస్తాం. ఆధునిక పరికరాలు సమకూరుస్తాం అన్నారు. నేటి సమాజంలో నేరాల తీరు మారుతోంది. నేరస్థుల కంటే పోలీసులు ఎక్కువ టెక్నాలజీ కలిగి ఉంటేనే వారిని కట్టడి చేయగలం. నాయకుల ముసుగులో కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారు. వారి ముసుగు తీసి నేరాలు అరికట్టే బాధ్యత పోలీసులు తీసుకోవాలన్నారు

## రేవంత్ పదవి ఊడితే బండికి ఎందుకు బాధ?

మొదటి పేజీ తరువాయి...

జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జుల్కై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూరపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 63 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు రహస్య మిత్రులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కు అంత బాధ ఎందుకని ప్రశ్నించారు. బండి సంజయ్ కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల రహస్య ఒప్పందాలన్నీ ఖచ్చితంగా బయటకు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి వార్షికోత్సవం జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. ముత్యాలమ్మ గుడిపై దాడిని తాను ఖండిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. తాను ట్వీట్ చేసినందుకు సైబర్ క్రైమ్ అధికారులు లేఖ పంపారని అన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి దగుల్బాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కంటే జర్నలిస్టులే ఎక్కువ ప్రశ్నించాలని కేటీఆర్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర పురోగతికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ చార్జీలను రూ.10నుంచి రూ.50కు పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇప్పటికే కరెంటు కోతలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'రేవంత్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పరిశ్రమలు తెలంగాణ నుంచి తరలిపోతున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచి రూ. 18వేల 500 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై ప్రభుత్వం మోపనుంది. చార్జీల పెంపునకు 9 ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం విరమమించుకోవాలి. ఇళ్లల్లో వాడుకునే కరెంట్‌కు 300 యూనిట్లు దాటితే 10రూపాయలు ఉన్న ఫిక్స్‌డ్ చార్జిను 50 రూపాయలు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల అన్నిటినీ ఒకటే కేటగిరి కిందకు తీసుకురావాలను కోవటం దుర్మార్గం. కాంగ్రెస్ చేతకానితనంతో ఫాక్స్‌కాన్ పరిశ్రమ తెలంగాణ నుంచి తరలిపోయింది. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్‌లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉండేది. ఈనెల 23న ఈఆర్సీ నిర్వహిస్తోన్న పబ్లిక్ హియరింగ్‌కు బీఆర్ఎస్ బృందం హాజరవుతోందని అన్నారు.

## వైఎస్ ఆశయాలకు తూట్లు పొడిచిన జగన్

మొదటి పేజీ తరువాయి...

విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల మీడియా సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌పై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని మోదీ వారసుడు జగన్ తిరిగారని ఆరోపించారు. అలాంటి వాళ్లకు వైఎస్సార్ ఆశయాలు గుర్తుకు ఉంటాయని అనుకోవడం, ఆశయాలకు వారసులు అవుతారనడం పొరపాటేనని విమర్శించారు. వైఎస్సార్ మానస పుత్రిక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అని గుర్తుచేశారు. నాడు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే, సొంత కొడుకైన జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పథకాన్ని నీరు గార్చారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని షర్మిల అన్నారు. బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. తల్లిదండ్రులను మనోవేదనకు గురి చేశారని చెప్పారు. దోచుకొని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమం మీద వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని విమర్శించారు. నాడు జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తే, నేడు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. వైసీపీ చేసింది మహా పాపమైతే కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని సీఎం చంద్రబాబును కోరారు. బకాయిలు ఎవరు పెండింగ్‌లో పెట్టినా, అవి విడుదల చేసే బాధ్యత ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఉందని తెలిపారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని షర్మిల డిమాండ్ చేశారు.

## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

హైదరాబాద్ అక్టోబర్ 21(నిఘా న్యూస్): దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

## ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు

మొదటి పేజీ తరువాయి...

పథకం కింద ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను మహిళలకు అందిస్తామని తెలిపారు. దీనికోసం ఏడాదికి రూ.2948 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వమించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాల విషయంలో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ నెల 31వ తేదీ నుంచి దీపావళి పథకం ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం కింద ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండి, అన్ని అర్హతలు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారులు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి సిలిండర్ కోసం బుకింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## బెదిరింపు కాల్స్ చేసే వారికి జీవిత ఖైదు!

న్యూఢిల్లీ అక్టోబర్ 21(నిఘా న్యూస్): విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నో ఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని, దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తోందని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విధివిధానాలను మనం అనుసరించాలని ఆయన వ్యాఖ్యానించారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో ఉగ్ర కోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు. అక్టోబర్ 14 నుంచి పలు విమానాలకు దాదాపు 100 బెదిరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించే అంశంపై చర్చిస్తున్నట్లు వివరించారు. గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హోంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం అని కేంద్ర మంత్రి చెప్పారు. శనివారం ఒక్కరోజే 30కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా ఆదివారం సైతం 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తో పాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఇండిగో, విస్తారా, ఎయిరిండియాకు చెందిన విమానాలు ఆరు చొప్పున ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపుల గురించి సంబంధిత అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు భద్రతా విధానాలను పాటిస్తున్నామని విమానయాన సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ఈ వారంలో 90కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ నకిలీవేనని అధికారులు తేల్చారు.

## భారత్ దౌత్య వ్యక్తులను బెదిరిస్తున్న కెనడా

మొదటి పేజీ తరువాయి...

ఇబ్బంది కరంగా మారినట్లు కనిపి స్తోంది. అదే భారత్‌లో, కెనడా దౌత్యవేత్తలు మాత్రం మన సైన్యం, పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడం, నిర్దేశి త పౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎటువంటి చర్యలుండవు' అని కెనడా తీరుపై జైశంకర్ మండిపడ్డారు. 'అక్కడా, ఇక్కడా వారి తీరు భిన్నంగా ఉంది. భారత్‌కు చెందిన నేతలు, దౌత్యవేత్తలను మీ పౌరులు బహిరంగంగా బెదిరిస్తున్నారు అని మనం చెబితే, వాక్ స్వాతంత్య్ర అంటారు. భారత హైకమిషనర్‌ను బెదిరించినా భావ ప్రకటనా స్వేచ్ఛ కింద పరిగణించాలని అంటున్నారు. అదే భారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్ నుంచి కోపంతో బయటకు వచ్చారని ఓ భారత జర్నలిస్టు పేర్కొంటే మాత్రం, విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. వారి దేశంలో ఒక మాదిరిగా వ్యవహరిస్తాం. విదేశాల్లో అవి మీకు వర్తించవు అని అంటున్నారు. ఇదీ మారుతున్న ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు' అని కెనడాను ఉద్దేశిస్తూ భారత విదేశాంగ మంత్రి చురకలు అంటించారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్య దేశాల ప్రభావం ఎక్కువగా ఉండేదన్న జైశంకర్. గడిచిన 20-25 ఏళ్లలో పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. పాశ్చాత్యేతర దేశాల వాటా, భాగస్వామ్యం, ప్రభావం పెరిగిందని ఈ నేపథ్యంలో వివాదాలు, ఘర్షణలు, వాదనలు సహజమేనన్నారు. ఈ క్రమంలో కొన్ని దేశాల మధ్య సంబంధాలు అంత సాఫీగా ఉండవని విదేశాంగ మంత్రి అంచనా వేశారు.

## కామాక్షి పురంలో కార్పొరేటర్ పర్యటన



**రామంతాపూర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ కామాక్షి పురంలో కార్పొరేటర్ శ్రీవాణి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. యుజిడి లైన్, వాటర్ లైన్ గురించి, రోడ్ల గురించి కాలనీకి సంబంధించిన వివిధ సమస్యలపై డి. ఈ. నాగమణి, వాటర్ డిపార్ట్మెంట్ ఏ.ఈ. రవీందర్, కిషన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకొనిఅధికారులకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కామాక్షి పురంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పర్యటించిన కార్పొరేటర్ ను కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరిక్షా కేంద్రాలను పరిశీలించిన రాచకొండ సిపి



**ఉప్పల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు అధికారులు ప్రతిష్టాత్మకమైన అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ మెగా డిగ్రీ కాలేజ్, ప్రిన్స్టన్ కాలేజ్, ఘట్కేసర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు స్వయంగా పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్తు గురించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అభ్యర్థులు ఇబ్బంది కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమాన్యాలకు సుధీర్ బాబు సూచించారు. ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డిసిపి పద్మజ, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జక్కంపూడి



**కోరుకొండ, అక్టోబర్ 21 (నిఘ న్యూస్):** రాజానగరం మండలం సంపత్ నగరం గ్రామం లో ఇటీవల కాలంలో మెండి సుబ్బారావు, చిలకలపూడి రాజ్ కుమార్, ఆదిమూలం దుర్గారావు,గెడ్డం జాహ్నవి,శేఖ లక్ష్మిలు మృతి చెందిన సందర్భంగా కుటుంబ సభ్యులను జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజానగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామంలో ఇటీవల కాలంలో అన్నందేవుల గంగమ్మ, కొట్టి వెంకట్రావు మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. రాజానగరం మండలం నందరాడ గ్రామంలో ఇటీవల కాలంలో అడుసుమిల్లి పాపజీ చౌదరి,పల్లికొండ పార్వతి, బొడ్డు బంగారం, బొమ్మకంటి వెంకన్న మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్ పరిక్షలు

### పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ సుధీర్ బాబు



**ఘట్ కేసర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ మండల పరిధిలోని ఎనిమిది సెంటర్ల లలో సోమవారం జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు భారీ పోలీసు బండోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 8 సెంటర్లలో 2878 మంది అభ్యర్థులు గ్రూప్-1 మేయిన్స్ పరిక్షలు రాశారు. ఘట్ కేసర్ పరిధి కొండాపూర్ లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల, అవుషాపూర్ లోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల, ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, ఎదులాబాద్ లోని మెగా ఇంజనీరింగ్ కళాశాల, చౌదరిగూడ లోని ప్రిన్సిటన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రూప్-1 మేయిన్స్ పరీక్షా కేంద్రాలను రాచకొండ సీపీ సుధర్ బాబు సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంవహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీపీ సుధీర్ బాబు వెంట మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి, ఏసీపీ చక్రపాణి లతో పాటు స్థానిక ఇన్ స్పెక్టర్లు రాజువర్మ, పరశురాం, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నరసింహారావు
- అట్టహాసంగా ప్రారంభమైన ఉప్పల్ ఐదవ మహాసభ




**ఉప్పల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ సిపిఎం ఐదవ మహాసభ సందర్భంగా ఉప్పల్ ఆఫీస్ బీరప్ప గడ్డ నుండి ర్యాలీగా లక్ష్మారెడ్డి కమ్యూనిటీ హాల్ యందు కామ్రేడ్ ఎం/ఎస్/లక్ష్మీదేవమ్మ నగర్‌లో అట్టహాసంగా ప్రారంభమైనాయి. ఈ మహాసభకు మేకల అశోక్ రెడ్డి, జె.లలిత వై.వెంకటేశ్వర్లు ఎండి.గౌస్ అధ్యక్షత వ్యవహరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి.నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు వామపక్ష శక్తులు బలపడుతున్నాయని ఈమధ్య జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష పక్షవాది దిశనాయాకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అలాగే చిల్లి బ్రెజిల్ ఫ్రాన్స్ వామపక్ష ప్రభుత్వాలు ఏర్పాటు అయినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజా ఉద్యమాలు చేయడమే లక్ష్యంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ గత మహాసభలో నుండి ఈ మహాసభల వరకు ప్రజల కోసం చేసిన పోరాటాలు ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలు అపజయాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. అనంతరం ఈ మహాసభల్లో 12 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉప్పల్ సర్కిల్ కార్యదర్శిగా జే.వెంకన్న కమిటీ సభ్యులుగా జే ఉపేందర్, జె.లలిత, నాగ శేషు, జి.భీష్మాచారి, ఎండి.గౌస్, ఎం.అశోక్ రెడ్డి, పెద్ద స్వామి, పద్మ, ఊర్మిళ, వై.వెంకటేశ్వర్లు, ఎస్.నాగరాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామని ఈ మహాసభలు ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అవుతాయని అన్నారు. ఈ మహాసభల్లో తీర్మానాలు మూసి సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ఇండ్లను కూల్చి వేయాలని నోటీసులు అందజేశారు. ఉప్పల్ ప్రాంతంలోని బాలకృష్ణ కాలనీ తదితర కాలనీలో ఇండ్లను కోల్చాల్సిన అవసరం లేదని వారు డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈఎస్ఐ,పిఎఫ్ తదితర బెనిఫిట్ లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జనవాసాల మధ్యన ఉన్న వైన్సులను తీసివేయాలని తీర్మానించారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, ఎం.వినోద, కే.రవి ఉప్పల్ సిపిఎం పార్టీ నాయకులు ఏ వెంకటేష్, బాలరాజ్, బాలయ్య, అంజమ్మ, రాఘవరావు, మధు, నారాయణ, కొమరయ్య, చలపతిరావు, చార్లెస్, పరిపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు న్యాయం చేయాలి

### ఉద్యోగ భద్రత వేతనాలు పెంచాలని ఏఐవైఎఫ్ డిమాండ్



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్.రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్ ప్రభుత్వానికి కోరారు.రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద వాలంటరీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ మాట్లాడుతూ వాలంటీర్లకు న్యాయం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయి పడ్డ నాలుగు నెలల గౌరవ వేతనాన్ని మంజూరు చేయించాలని, డిమాండ్ చేశారు.రాజీనామా చేసిన వాలంటీర్లను బలవంతపు రాజీనామాలుగా గుర్తించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.ధర్నా అనంతరం ఏవో ప్రకాష్ రావుకి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వాలంటీర్లకి 10 వేల రూపాయిలు జీతం ఇస్తామని,అలాగే ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని,రాష్ట్రంలో ఉన్నటువంటి గడిచిన మూడు నాలుగు నెలల నుంచి జీత భత్యాలు లేక అలమటిస్తున్న వాలంటీర్లకు,తక్షణమే విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకి జీతాన్ని తక్షణమే ఇప్పించాలని,ఎలక్షన్ల సమయంలో లక్ష పైచిలుకు వాలంటరీలో రాజీనామాలు చేశారని,అట్టి రాజీనామాల్ని బలవంతపు రాజీనామాలుగా పరిగణలోకి తీసుకొని తక్షణమే విధుల్లోకి తీసుకొనుటకు ఆదేశాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జిల్లా అధ్యక్షులు గోరు వాసుదేవరావు, పలాస ఏఐవైఎఫ్ నాయకులు పాడి తిరుపతిరావు, రాము, వాలంటీర్లు ధర్మేంద్ర, మురళి, కే సురేష్ జి హరి, మల్లేశ్వరి, ఈశ్వరమ శ్రావణి, విశాలాక్షి, పుష్పలత చామంతి, సునీత, తులసి, సింహాచలం శిరీష అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు నిరసన

- సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు తీయొద్దు
- ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి



**రామన్నపేట, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయబోయే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు మండల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పరిశ్రమకు వ్యతిరేకంగా నినదించాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం (ఐలు) జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి కోరారు. రామన్నపేటలో స్థానిక వర్కర్స్ వర్తక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే మూసి విష జలాలతో ఇబ్బంది పడుతున్న రామన్నపేట పరిసర గ్రామాలు ఇప్పుడు కాలుష్య భరితమైన సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం మూలంగా తీవ్రమైన శ్వాస కోసం వ్యాధులు ప్రాణాంతక రోగాలు సోకే ప్రమాదం ఉంది గతంలో మాదిరిగా ఐక్యంగా ఉద్యమించి సిమెంట్ పరిశ్రమలు పారద్రోలాలని ప్రజలను కోరారు. ఇప్పుడు పోరాడకపోతే భవిష్యత్తు తరాలకు రోగాలనే బహుమానంగా ఇచ్చిన వారం అవుతామని దగ్గరలోనే సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణం జరుగుతున్న తరుణంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తే కోర్టు వాతావరణం కూడా దెబ్బతింటుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ మండల కో కన్వీనర్ మాజీ ఎంపీటీసీ ఎండి రెహాన్, వర్తక సంఘం నాయకులు బాబు, కందుల హనుమంతు, కామిసెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం కోసం విద్యార్థులు అధ్యయనం చేయాలి

### వినియోగదారుల హక్కుల జిల్లా అధ్యక్షులు డా.గంజి ఆర్ ఎజ్రా



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** విద్యార్థులు సమాజహిత అంశాలపై జ్ఞానం పెంపుదించుకోవాలని, చదరంగం క్రీడను మనసుపెట్టి ఆడటం వలన తెలివితేటలు పెరుగుతాయని వినియోగదారుల ప్రొటెక్షన్ రైట్ జిల్లా అధ్యక్షులు సంజీవయ్య, మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు డా.గంజి ఆర్ ఎజ్రా అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఇలిసిపురం ప్రాంతంలో గల తిలక్ నగర్ నర్సెస్ కాలనీలోని స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీలో ఆదివారం చిన్నారులతో సండే చెస్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.వివిధ ప్రాంతాలలోని చిన్నారులు పాల్గొని అయిదు రౌండ్లపాటు జరిగిన చెస్ పోటీలలో ఆసక్తిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంజి ఆర్ ఎజ్రా, ఆయన సతీమణి నవోదయ విద్యాలయం ఉపాధ్యాయని అనీరోజ్ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధావుల క్రీడ అని,అలాంటి క్రీడలో జిల్లా చిన్నారులు పాల్గొని చెస్ ను నేర్చుకోవడం, పోటీల్లో రాణిస్తుండటం,స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ 191 చెస్ టోర్నీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గంజి ఆర్ ఎజ్రా దంపతులు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి దుర్గా ట్యూషన్ సెంటర్ ప్రిన్సిపాల్ కె.ఉమారాణి, స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ చెస్ కోచ్ లు భేరి చిన్నారావు, కె.సాయి నిరంజన్ సింగ్, సీనియర్ చెస్ క్రీడాకారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాలబాలికల్లో విజేతలగా బలివాడ జయంత్ 5 విజయాలతో విజేతగా నిలవగా, తరువాత స్థానాలలో పి కార్తికేయ, గెల్లంకి ఆశ్రితరాం, ఎన్వి దర్శిత్, శిల్లా రామ హర్షిత్, ఎన్వీ జశ్విన్, కరణం రోహన్, ఉరిటి లిఖిత్, టి తనయ్ తనిష్ట్, బెహరా దుర్గాప్రసాద్, కల్లేపల్లి మాన్విత్, కరణం పార్థీవి, వి సత్యమోహిత్, పి అఖిల్, జలుమూరు శ్రీసుహాస్, చింతాడ ర్యాన్సార్య, పాతిన హేమంత్కుమార్, చింతాడ రోషన్, పాతిన జ్యోతీప్రకాష్, కడియం తనీష్, పి ప్రవీణ్, విజేతలగా నిలిచారు.

# రేపు మాదిగల ఆత్మగౌరవ సభ

- పెద్ద ఎత్తున రావాలని మాదిగ ఉపకులాలకు పిలుపు
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానపురం లక్ష్మణ్



**ముస్తాబాద్/సిరిసిల్ల, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అంబేద్కర్ నగర్ లో మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మగౌరవ సభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానపురం లక్ష్మణ్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగన్న 30 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా అలుపెరుగని పోరాటం చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు సుప్రీంకోర్టు ద్వారా ఆగస్టు 1న వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని తీర్పుని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.మహా జననేత మందకృష్ణ మాదిగ ఈనెల 23న జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుందని కావున మాదిగలు మాదిగ ఉప కులాలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కృష్ణను మనమంతా డప్పుల దరువుతో ఘనంగా స్వాగతం పలుకాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్రోల ఎల్లయ్య, రాజయ్య, వంగూరు ఎల్లయ్య, ఎల్లయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే

- హైమాస్ట్ వీధి దీపాల కోసం పోల్స్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




**మౌలాలి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ కాలనీలకు హైమాక్స్ పోల్స్, విద్యుత్ స్తంభాలు, సిమెంట్ పోల్స్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక కాలనీలలో పర్యటించి అవసరమైన మరిన్ని చోట్ల హైమాక్స్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పలు కాలనీ సంఘాల ఫిర్యాదులు




**ఉప్పల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, సౌత్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ కాలనీలో రోడ్డు సగం వరకే వేశారని, ఓపెన్ నాలా తీసేసి అండర్ డ్రైనేజీ వేయాలని, సెంట్ మార్ఫ్ హైస్కూల్ దగ్గర చెత్త ఇష్టానుసారంగా వేస్తున్నారని చెత్త వెయ్యకుండా ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్, సౌత్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆంజనేయులు సామల నాగరాజు, బాలయ్య, పిట్ల శ్రీనివాస్ గా నవీన్, తమ్మల శ్రీను మణికంఠ, బొమ్మల నర్సమ్మ, సుశీల, సావిత్రి, బాలమణి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ పాటూరు వర్ధంతి వేడుకలు



**చిత్తూరు/తవణంపల్లి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువ మాఘంలో మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు 27వ వర్ధంతి సందర్భంగా అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి దిగువమాఘం గ్రామం నందు గల రాజన్న మెమోరియల్ పార్క్ నందు సోమవారం రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దిగువ మాఘం సర్పంచ్ గోపి, మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాళ్ళపల్లి, యల్లంపల్లి సురేష్ మరియు గల్లా అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## త్యాగరాయ నగర్ లో.. యూజీడీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కాప్రా, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం అన్ని విదాల కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ లో 30 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బలగ ఐటిఐ ఆవరణలో మినీ జాబ్ మేళా

### ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కుమార్



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఫెయిల్ లేదా పాస్, ఐటీఐ విద్యార్హత కలిగి 18 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగ కల్పనలో భాగంగా ఈ నెల 25వ తేదీన మినీ జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక గవర్మెంట్ డి ఎల్ టీ సి/ ఐటిఐ కాలేజి బలగ యందు నిర్వహిస్తున్నట్లు ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయి కుమార్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో మోడల్లెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, యన్.ఎస్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్, కొల్గేట్ పాలమొలివ్, అపోలో టైర్స్ వంటి బహుళజాతి కంపెనీలు పాల్గొనుచున్నవి. కావున అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుంది. కావున అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు నకలు, ఆధార్ కార్డు నకలు,మూడు బయోడేటా పత్రాలు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతోహాజరైఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఉరిటి సాయి కుమార్ కోరారు. మరిన్ని వివరాలకు 7095731303, 8317652552 నెంబర్లుకు సంప్రదించగలరు.

## ప్రజావాణిలో కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్సీ



**సైదాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ప్రజావాణి కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రెహమత్ బేగ్ కలిశారు. పాతబస్తీ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై మృతి పత్రం అందజేశారు. అలాగే ఎంఐఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. నూతన అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. వీటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

## సిపిఎం నేతకు ఘన నివాళులు



**పెదపూడి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** సిపిఎం నేత చిగురుపల్లి కృష్ణమూర్తి మరణం పట్ల పార్టీ సంతాపం ప్రకటించింది. మొవ్వమండలం, పెదపూడి పంచాయతీ గ్రామంలో సిపిఎం నేత చిగురుపల్లి కృష్ణమూర్తి (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి భౌతికకాయాన్ని సిపిఎం మొవ్వమండలం నాయకులు, సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఒడుగు గంగాధర రావు, మొవ్వ మండల సిఐటియు కార్యదర్శి కాకి రాజశేఖర్, సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, పామర్రు మండల సిపిఎం సీనియర్ నాయకులు ఎం.విల్సన్, ఎం నాగభూషణం, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించినారు. కృష్ణమూర్తి కుమారుడు చిగురిపల్లి సుబ్రహ్మణ్యం మొవ్వ మండలం సిఐటియు సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

## ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించిన అధికారులు




**వలిగొండ, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అధికారి డిప్యూటీ డి.ఎం,హెచ్,ఓ డాక్టర్ శిల్పిని రికార్డులను పరిశీలించారు. అలాగే రోగులను పరీక్షించి తగిన ఔషధాలను అందించారు. అలాగే ఆశ కార్యకర్తలకు నూతన ఆశ రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్, హెల్త్ సూపర్వైజర్ అనురాధ, ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

### పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** టీడీపీ సభ్యత్వ నమోదు ఉంటే ప్రతీ కార్యకర్త కుటుంబానికి భరోసా ఉంటుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు.పాతపట్నం క్యాంపు కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రధాన్యత ఆవశ్యకతను వివరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో వంద రూపాయలతో సభ్యత్వ తీసుకుంటే రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో 5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై ఈనెల 18వ తేదీన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు.లక్ష రూపాయలు చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు,పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చొరవ తీసుకున్నారన్నారు.పార్టీలో ఏవైనా పదవులు కావాలన్నా లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా సభ్యత్వ నమోదు తప్పనిసరి అన్నారు.త్వరలో క్లస్టర్ ఇన్ ఛార్జి,యూనిట్ ఇన్ ఛార్జి, పోలింగ్ బూత్ ఇన్ ఛార్జిలకు టెలిగ్రామ్ ద్వారా టిడిపి సభ్యత్వం నమోదుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకంటే ముందుగా సభ్యత్వ నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్.. అలైన్మెంట్ మార్చాలని సిపిఎం డిమాండ్



**భువనగిరి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ ఆర్డిఓ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో ప్రభుత్వం 40 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాల్లో 28 కిలోమీటర్లకు పరిమితం చేయడం జరిగింది. కార్పొరేట్ దివిస్ యజమానికి తలొగ్గడమేనని అన్నారు. ప్రభుత్వం 2013లో భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న భూనిర్వాసితుకు ఇతర ప్రాంతాలో భూములను కొనివ్వాలని బహిరంగ మార్కెట్ విలువను ఆధారంగా చేసుకుని రైతులకు మూడు రేట్లు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మారుస్తున్నామని భూ నిర్వాశితులకు అండగా చెప్పి నేడు రైతుల గోసపడుతున్న జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు అండగా ఉంటారా కార్పొరేట్ అధిపతులకు అండగా వైపు చూస్తారా తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నియోజకవర్గ నాయకులు దబ్బటి రాములు నాగేల్లి దశరథ సిపిఎం మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మండల నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి గూడూరు నరసింహ రెడ్డి మాజీ ఎంపీటీసీ గూడూరు లక్ష్మమ్మ గాజుల బాలమణి జక్కుల మత్స్యగిరి సోలిపురం మల్లారెడ్డి జోగుల సుదర్శన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అండర్ 14 క్రికెట్ పోటీలో వికాస్ ప్రతిభ






### విద్యార్థిని సన్మానించిన ముస్తాబాద్ ఎస్సై గణేష్

**ముస్తాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిలివేరి వికాస్ వర్ధన్ (9వ తరగతి) ఈనెల 13 వ తేదీన నుండి 17 వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. సోమవారం విద్యార్థి వికాస్ వర్ధన్ ను ముస్తాబాద్ ఎస్సై గణేష్ సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. అందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గమనించి వారి నైపుణ్యాన్ని వెలికి తీసి అందుకు తగినట్లుగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయులకు అందించాలని కోరారు. సెల్ ఫోన్ వినియోగించవద్దని దాని వలన అనారోగ్యంతో పాటు చెడు అలవాట్లకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. చదువుతో పాటు క్రీడలలో ముందంజలో ఉండాలని తెలియజేశారు. క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దృఢత్వం వస్తుందని మంచి అలవాట్లతో మనకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థి వికాస్ వర్ధన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### గ్రూప్-1 అభ్యర్థులకు..

# వసతి భోజనం అందించిన మాజీ ఎంపీపీ ఏనుగు



**ఘట్ కేసర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** నిత్యం ప్రజా సేవే లక్ష్యంగా ఆపదలో ఉన్న అభాగ్యులకు నేనున్నాను. అంటు ముందుండే వైయస్ రెడ్డి ట్రస్టు చైర్మన్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గ్రూప్-1 మేయిన్స్ పరిక్షలు రాసే అభ్యర్థులకు భోజనం, వసతి కల్పించి మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకున్నారు. జంట నగరాలతో పాటు నగర శివారులలో జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రారంభం కావటంతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వేలాది అభ్యర్థులు తరలివచ్చారు. వారికి భోజనం, వసతి సదుపాయాలు లేక పోవటం వల్ల ఇబ్బందులు పడుతారని గ్రహించిన సుదర్శన్ రెడ్డి ఘట్ కేసర్ తో పాటు నగరంలోని పలు చోట్లు అభ్యర్థులకు వసతి కల్పించి భోజనాలు ఏర్పాటు చేసి సేవా తత్వాన్ని మరో సారి చాటుకున్నారు. పరిక్షలకు ముందు ప్రభుత్వం ముందుగా ఏర్పాట్లు చేసి ప్రకటించాల్సి ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో పరిక్షలు రాసి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతోనే తాను ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వైయస్ రెడ్డి తన వైయస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది, మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని చేస్తున్న సహాయం పట్ల ముగ్దులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో వైయస్ రెడ్డి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి దేవాలయలో సీసీ కెమెరాలు



**కాచిగూడ, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** దేవాలయాల వద్ద స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కాచిగూడ ఇన్స్పెక్టర్ కె.చంద్రకుమార్ నిర్వాహకులకు సూచించారు. గోల్నాక వెజిటబుల్ మార్కెట్ హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం సాయంత్రం ఎస్ఐ సురేష్ కుమార్ తో కలిసి ఇన్స్పెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ దేవాలయాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు, దొంగతనాలు జరగకుండా నివారించవచ్చన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులను ఇన్స్పెక్టర్ అభినందించి వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నర్సింలు ముదిరాజ్, కె.శ్యామ్, లక్ష్మణ్, అనిల్ కుమార్, శేఖర్, సతీష్ ముదిరాజ్, సత్యనారాయణ చారి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మలక్ పేటలో పర్యటించిన ఎమ్మెల్యే



**మలక్ పేట్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిధిలోని సమస్యలను ఒక్కటిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సోమవారం ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ షఫీ యుధిన్ తో కలసి ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా డ్రైనేజీ లైన్ సమస్యలను నోట్ చేసుకున్నమని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## తూప్రాన్ లో పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం



**తూప్రాన్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఇందులో భాగంగా అమరవీరుడైన డీఎస్పీ బాల సుబ్రమణ్యం విగ్రహానికి డిఎస్పి వెంకటరెడ్డి, ఎస్ఐ శివానందం, పూల మాలలు వేసి గౌరవ వందనం చేశారు. ఈ సంస్మరణ దినోత్సవంలో పోలీస్ సిబ్బంది, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అశోక్ చారిని అభినందించిన బన్నాల



**చిలుకా నగర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో ని మల్లికార్జున్ నగర్ కాలనీ ఎన్నికలలో ప్రత్యర్థి పై అత్యధిక మెజారిటీతో అధ్యక్షుడిగా గెలుపొందిన అశోక్ చారిని టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను ఎమ్మెల్యే, కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి వారి సహకారంతో ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రఘుకు సీతక్క నివాళి

### రఘు కుటుంబానికి రెండు లక్షల సాయం అందించిన మంత్రి




**ఏటూరు నాగారం, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం షాపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి ముద్రబోయిన రఘు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా, మంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం రఘు సంతాప సభకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రఘు కాంగ్రెస్ పార్టీకి, తన స్వగ్రామం అయిన షాపెల్లి,కొండాయి, దొడ్ల మల్యాల గ్రామాల ప్రజల కోసం ఎంతో విలువైన సేవలు అందించారని, అతని మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని సీతక్క అన్నారు. ప్రస్తుతం రఘు కుటుంబానికి తక్షణ సాయంగా రెండు లక్షల రూపాయలు జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు కలిసి అందించడం జరిగింది. అంతేకాకుండా అతని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ ఎటువంటి ఆపద వచ్చినా అండగా నిలబడతామని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ అద్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, గుడ్ల దేవేందర్ తోపాటు మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




తాండూరు పట్టణ కేంద్రంలోని జేబీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కళ్యాణ్ మోహన్ రావు డాక్టర్ సుజన దంపతుల కూతురు జన్మదిన వేడుకలు తాండూరు పట్టణ కేంద్రంలోని భూకైలాస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్లు, బంధుమిత్రులు జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

*-తాండూరు, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):*

# 17,800 బిజేపీ సభ్యత్వాలు చేసిన కంబాల శ్రీనివాస్

- బీజేపీ సభ్యత్వ నమోదులో కంబాల శ్రీనివాసరావు సేవలు అద్భుతం
- రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు



**గోకవరం, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ సేకరణలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు అద్భుతమని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు అన్నారు. సోమవారం స్థానిక తంటికొండలో కంబాల శ్రీనివాసరావుని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు బీజేపీ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్ని, అయన వ్యక్తిగతంగా 17వేల 800 సభ్యత్వాలు నమోదు చేసినందుకుగాను బిజెపి తరపున కంబాల శ్రీనివాసరావుని ప్రత్యేకంగా అభినందించడానికి ఇక్కడికి రావడం జరిగిందిన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి ఆరు సంవత్సరాల ఒకసారి సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటుందని, సెప్టెంబర్ రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం స్వీకరించడం ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 లక్షల 80 వేలు సభ్యత్వాలు నమోదు కావడం జరిగిందని వెల్లడించారు. ఇందులో కాకినాడ పార్లమెంట్, అలాగే జగ్గంపేట, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, రాజానగరం నియోజవర్గ పరిధిలో కంబాల శ్రీనివాసరావు ఒకరే 17 వేల 800 సభ్యత్వాలు చేయించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. విద్య, వైద్య, వంటి మౌలిక సదుపాయాలు ప్రతి పేదవాడికి కూడా సమానంగా అందాలని మన భారతదేశం దేశంలోనే ఒక ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందన్నారు. అవే ఆశయాలతో కంబాల శ్రీనివాసరావు బీజేపీలోకి వచ్చి ఈ గోకవరం ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, రాబోయే కాలంలో ఆయన నాయకత్వంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అనంతరం రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు చాలా చారిత్రకమైన రోజని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం తాము చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. చాలా మంది భారతీయ జనతా పార్టీ హిందువుల పార్టీ అనుకుంటున్నారని, అది చాలా తప్పన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, భారతీయులందరికీ సంబంధించిన పార్టీ అని అన్నారు. తాను మానవత్వానికి పెద్ద పీట వేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఈ సేవలకు గాను ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభించిందన్నారు. బీజేపీ సభ్యత్వ సేకరణ చేస్తున్నాను అనగానే ప్రజల్లో తనకున్న ఆదరణ ద్వారా 17 రోజుల్లో నేటికీ 17 వేల 800 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో అత్యంత శక్తిగా మార్చాలనే లక్ష్యంతో తాను పని చేస్తున్నానని తెలిపారు. తన సేవలను గుర్తించి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వరాల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ లు వివేకానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
*-మేడ్చల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):*

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్




**తాండూరు, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గోపాల్ గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమగు మాత్రలు ఔషధాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని సూచించారు. అదేవిధంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది సూచించిన సూచనల ప్రకారం వైద్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీల వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం అనేక వైద్య సౌకర్యాలు కలిపిస్తుందని, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకుని, పండంటి శిశువును జన్మనివ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఎలిజిబెత్, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**కాచిగూడ, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువలో కొట్టుకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకొని మార్చురీకి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం గుర్తుతెలియని 45 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతదేహం వరద నీటి కాలువ ద్వారా కొట్టుకు వచ్చి రత్నా నగర్ వద్ద కనిపించింది. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి శరీరంపై బుజ్జి అనే పచ్చబొట్టు పోలీసులు తెలిపారు. మృతుడి సంబంధీకులు కాచిగూడ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని వారు కోరారు.

## మల్కాపూర్ గ్రామాన్ని.. సందర్శించిన ఐఏఎస్, ఐపీఎస్ ట్రైనీలు



**తూప్రాన్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్ గ్రామంలో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదుగురితో కలిసిన ఉన్నత అధికారుల బృందం సంబంధిత మండలాలలో పర్యటించి వివిధ అంశాలను పొందుపరిచి సమాచారాన్ని సేకరించాలన్న ఉద్దేశంతో మల్కాపూర్ గ్రామాన్ని సోమవారం సందర్శించి పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి, వ్యవసాయం అభివృద్ధి పాడి పశువుల పెంపకంలో చూపిస్తున్న ఆదరణ, ప్రజల జీవన విధానం, ఆర్థిక అభివృద్ధి ముఖ్యంగా చిన్నపిల్లల విద్య అభివృద్ధిని విద్యుత్తు వినియోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను పరిశీలన చేసి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ



**వేములవాడ, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మంచి రోజులు ప్రారంభం కావడంతో వేములవాడ రాజన్న దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ధర్మ గుండంలో స్నానాలు చేసి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారికి అన్న పూజలు, అభిషేకలు కోడె మొక్కులు చెల్లించుకొన్నారు. రాజన్న భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కళకళలాడయి. స్వామివారి దర్శనానికి భక్తులకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పట్టింది.

# జంట హత్యలతో ఉలిక్కిపడ్డ బాగ్ అంబర్ పేట్

### ఒంటరి వృద్ధులే టార్గెట్ గా హత్యలు- దోపీడిలు




**అంబర్ పేట, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళా దేవిలను గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి దోపిడీకి పాల్పడడంతో బాగ్ అంబర్ పేట్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఒంటరి వృద్ధులే టార్గెట్ గా ఈ జంట హత్యలు జరగడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సాయిబాబా నగర్ కాలనీకి చెందిన పొద్దుటూరు లింగారెడ్డి(80), ఊర్మిళాదేవి(75) దంపతులను దుండగులు దారుణంగా హత్య చేసి బంగారు నగలను దోచుకుపోయిన విషయం తెలిసింది. ఈ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న అంబర్ పేట పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కాలనీలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి ఫుటేజీలను సేకరించిన పోలీసులు వాటి ద్వారా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ నెల 17వ తేదీ గురువారం రెండు గంటల ప్రాంతంలో డ్రైవర్ కు టిఫిన్ ఇచ్చి పంపిన లింగారెడ్డి దంపతులు తిరిగి ఇంటి బయటకు రాలేదని పోలీసుల విచారణ తేలింది. ఈ క్రమంలోనే లింగారెడ్డి డ్రైవర్ ను, ఇంట్లో పని చేసే పని మనుషులను, ఇంట్లో పై భాగంలో అద్దెక్కున్న వారిని, వీరి ఇంటి ముందు నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ లో పనిచేస్తున్న కూలీలను పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా కొంపల్లి లో ఉండే లింగారెడ్డి పెద్ద కూతురు శ్రీలత ఆమె కూతురు డెలివరీ కోసం అమెరికాకు వెళ్ళింది. అప్పటి నుండి శ్రీలత భర్త, అల్లుడు ఎన్ఎంబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జైపాల్ రెడ్డికి లింగారెడ్డి ఇంటి నుంచి టిఫిన్ వెళుతుంది. ప్రతిరోజు మధ్యాహ్నం జైపాల్ రెడ్డి డ్రైవర్ సాయిబాబా నగర్ కాలనీకి వచ్చి టిఫిన్ తీసుకు వెళ్తున్నట్లు పోలీస్ విచారణలో తేలింది. ఈ క్రమంలో డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారిస్తున్నట్లు సమాచారం. సాయిబాబా నగర్ కాలనీలో వృద్ధ దంపతుల హత్యతో స్థానికంగా ఉండే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలోని కాలనీలలో పిల్లలు ఉద్యోగాలరీత్యా విదేశాల్లో ఉంటూ ఉండడంతో వృద్ధులు ఇక్కడ ఒంటరిగా శేషజీవనం గడుపుతున్నారు. ఒంటరి వృద్ధులే టార్గెట్ గా ఈ హత్యలు జరగడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. 14 ఏళ్ల క్రితం ఇదే సాయిబాబా నగర్ కాలనీకి చెందిన టెలికాం శాఖలో పనిచేసే మురళీకృష్ణ భార్యను గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు. అలాగే అదే సమయంలో స్థానిక సాయిబాబా టెంపుల్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్లో ఒంటరిగా నివసించే మహిళ దారుణ హత్యకు గురైంది. ఈ రెండు హత్యలు జరిగి ఏళ్లు గడుస్తున్నా పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంతో ఆన్ సాల్వ్ కేసులుగా మిగిలిపోయాయి. అయితే కాలనీలో పోలీసు పెట్రోలింగ్ను పెంచాలని, పనిచేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని, అనుమానితులను విచారించాలని కాలనీవాసులు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హెచ్ బి కాలనీలో కాంగ్రెస్ పార్టీ సమావేశం

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర వేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం




**మౌలాలి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ మరింత పారదర్శకంగా ప్రజలకు చేర వేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక అంజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రాయని ఉదయ్ కిరణ్, అనిల్ గుప్తా నల్లగొండ సమ్మయ్య, శ్రీనివాస్, నరేందర్, మల్లికార్జున్, మల్లేష్, జానీ, కిషోర్ రాజేష్, జోసఫ్ కాంతారావు జెమినీ, రమేష్ రాజయ్య, శ్రీకాంత్, వేణు సుధాకర్ అఖిల్ జెమిని వెంకట్ సుదర్శన్, శ్రీను రెహముద్దిన్ ,మహిళా నాయకులు నిర్మల యాదక్క ఎల్లక్క శిరీష జ్యోతి సరళ స్వప్న రజిత స్వర్ణ రేణుక పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ లు ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు

- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్




**తూప్రాన్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ లో కనీస నిధులు కేటాయించకుండా గతంలో కంటే తక్కువ 6.5 శాతం కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుందని పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్య సిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తున్నది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్, కార్యకర్తలు కార్తీక్, ఎల్లం, అబు, సాయికిరణ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ క్రీడాకారునికి ఆర్థిక సాయం



**తాడ్వాయి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధ బోయిన ప్రణయ్ గత నాలుగు సంవత్సరాలుగా పవర్ లిఫ్టింగ్ క్రీడల్లో రాణిస్తున్నారు. ఇప్పటివరకు పవర్ లిఫ్టింగ్ జిల్లా స్థాయి క్రీడలలో ఎన్నో మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు తన ప్రతిభతో సాధించుకున్నాడు. కాగా ప్రణయ్ కి సౌత్ నేషనల్ క్రీడలలో పాల్గొనే అవకాశం వచ్చింది.కానీ తన సంకల్పానికి తన లక్ష్యానికి పేదరికం అడ్డంకుగా మారింది. తను సౌత్ నేషనల్ క్రీడల్లో పాల్గొనటానికి కాస్ట్యూమ్స్ అవసరం కాగా వాటికి సుమారు 25 వేల రూపాయలు ఖర్చు కానుండడంతో ఆ స్థోమత లేక నిరాశకు గురయ్యాడు. ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు సోమవారం ప్రణయ్ కాస్ట్యూమ్స్ కు కావలసిన 25వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోనూరు అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, కాళ్ల రామకృష్ణ, జిట్టా ఈశ్వర్, కొండగొర్ల తిరుపతి, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ

### డోర్నకల్ సీఐ రాజేష్



**డోర్నకల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు జోహార్లు అర్పిస్తూ సంస్మరణ సభను సీఐ రాజేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో జోహార్లు అర్పిస్తూ రైల్వే స్టేషన్ నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో పోలీసులు వివిధ పార్టీల నాయకులు అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. సీఐ రాజేష్ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంకల్పమే లక్ష్యంగా, రక్షణగా నిలుస్తూ వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రజా సంకల్పం ప్రజా సేయసు లక్ష్యంగా పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వంశీధర్, ఎస్ఐ ఉమా, ఏఎస్ఐ కోటేశ్వరరావు, కానిస్టేబుల్స్ సైదులు, సర్వర్ భాష, కానిస్టేబుల్స్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, జె.వి.ఆర్,దేవ నాయక్, విజయ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు ఉన్నారు

## మధిర టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి



**మధిర, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ను వైరా ఏసిపి ఏఆర్ రెహమాన్ తనిఖీ చేశారు. ముందుగా ఏసిపి రెహమాన్ పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించి, టౌన్ ఎస్ఐ సంధ్యని కేసుల నమోదు వాటి స్థితి గతులను అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.సీసీ కెమెరాల పనితీరు కవాతు నైపుణ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ సిబ్బందితో మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం, వారికి వెంటనే రసీదు అందించాలని,ఎఫ్ ఐ ఆర్ నమోదు,కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం చేకూరుతుంది అనే నమ్మకం కలిగే విధంగా నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. నేర పరిశోధనలో దర్యాప్తు అధికారి సాక్ష్యాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని,పోలీసు అధికారి స్టేషన్ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియచేయాలన్నారు.

## అయోడిన్ ఉప్పుతోనే పదిలంగా ఆరోగ్యం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.పల్వాన్ కుమార్




**వికారాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ అయోడిన్ లోపాల నివారణ దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన అయోడిన్ ఉప్పునే వినియోగించుకోవాలని వెల్లడించారు. ఉప్పును అతి తక్కువ మోతాదులో వాడాలని సూచించారు. శరీరంలో ఉప్పు శాతం అధికమైతే అనేక రోగాలు సంక్రమిస్తాయని వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహారం బోధించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి అన్నారు. వారం రోజులపాటు జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆరోగ్య ఉప కేంద్రాలలో అయోడిన్ ఉప్పు ఆవశ్యకతను అనుసరించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పోలీసుల త్యాగాలతో దేశం అభివృద్ధి

- పోలీసు అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖులు
- హాజరైన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మ రణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత,అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు.అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించే సమయంలో తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితంగానే అన్నారు.ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పాక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని,ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా





పనిచేస్తుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు,వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు.ఆనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25,27న సైకిల్ ర్యాలీ, 26వ తేదీన రక్తదానం శిభిరం, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు, 28 వ తేదీన విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు మరియు అవగాహన కార్యక్రమాలు, 29 వ తేదీన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ (లా%డ%ఆర్డర్) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజబాబు, ఏసీపీలు వేంకటేశ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు,రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు,శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు ఉదయ్ కుమార్,బాలకృష్ణ, రమేష్, భానుప్రకాశ్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్ కుమార్, మురళి,రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్ బాబు, హనుక్, స్వామి, పాల్గొన్నారు.

## రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, భూపాలపట్నం, వెదురుగట్ట, చొప్పదండి గ్రామాల్లో సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని రైతాంగం ఇబ్బంది పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.

## పెద్దఅంబర్ పేటలో దశల వారీగా అభివృద్ధి పనులు

### మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మానం మరియు 24వ వార్డులో సీసీ రోడ్డు పనులను వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్ లతో కలిసి చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, గ్యారల శ్రీనివాస్ గౌడ్ ,కందాడ అనుపమ సప్రసేన రెడ్డి, చెవుల హరిశంకర్, మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, డీఈ, వర్క్ ఇన్స్పెక్టర్, కాంట్రాక్టర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అషుర్ ఖానాలో గ్యారీమీ షరిఫ్ ఉత్సవాలు



**అంబర్ పేట, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ అలీకేఫ్ న్యూ దుర్గా నగర్ లోని పంజే అషుర్ ఖానాలో సాలానా గ్యారీమీ షరీఫ్ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. అషుర్ ఖానా ముతావలి షేక్ యూసఫ్ బాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మవతి రెడ్డి, కుచ్చల కంటి దుర్గా ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సజ్జు, ఇస్మాయిల్, మెహబూబ్ అఖిల్, షకీల్, యూసుఫ్, బాబాజాని, జమీర్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో అమర వీరుల దినోత్సవ ర్యాలీ



**అశ్వారావుపేట, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్ మీదుగా సాగగా సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో, పోలీస్ సిబ్బందితో కొవ్వొత్తుల ర్యాలీతో అమరులైన పోలీస్ లకు నివాళులర్పించారు.ఇందులో అమరులైన పోలీస్ లకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ యయాతి రాజు, అదనపు ఎస్ఐ శివ రామకృష్ణ, కానిస్టేబుళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా ఎస్పీ శబరీష్

**ములుగు, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సోమవారం ఏర్పాటు చేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ విధులలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్థూపానికి పూల మాలల ద్వారా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ విధులలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎప్పటికీ మన హృదయంలో నిలిచిపోతారని పేర్కొన్నారు. వారి త్యాగాలు మరువలేనివని మనందరం ఆ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడాలని పోలీస్ శాఖ తరఫున వారి సమస్యలు తీర్చడంలో ముందుంటానని తెలియచేసారు. అంతేకాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ములుగు జిల్లా పోలీసులు ధైర్యంగా పనిచేస్తున్నారని తమ ఉద్యోగ విధులలో ఎలాంటి ఒత్తిడి వచ్చిన ఎంత కఠినమైన పరిస్థితులు నెలకొన్న ఏ మాత్రం భయభ్రాంతులకు లోను కాకుండా పనిచేస్తున్నారని, వరదల సమయంలో ప్రజలను సంరక్షించడంలో భాగంగా ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించారని, శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులు ఎనలేని కృషి చేస్తున్నారని,ప్రతి రోజు వారు చేస్తున్న సేవల వల్లనే సమాజంలో న్యాయం సురక్ష స్థాపించబడుతున్నదని ఒకే లక్ష్యం కోసం మనందరం కలిసి పని చేయాలని, మన పోలీస్ శాఖ సమాజానికి దేశానికి సేవ చేయడం అత్యంత ప్రధానమైనదని దేశ భవిష్యత్తు కోసం మరింతగా కలిసి పని చేయాలని మన దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా



ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమనంతరం అమరవీరుల కుటుంబాలకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి వారి సమస్యల పట్ల చర్చించి వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ. సదానందం, డి.ఎస్.పి. రాములు, డి.ఎస్.పి రవీందర్, సిఐ ఏటూర్ నాగారం అనుముల శ్రీనివాస్, సి ఐ వెంకటాపురం కుమార్, సీఐ షేక్ మస్తాన్ ములుగు,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్సై. టీవీ సూరి,వాజేడు ఎస్సై. హరీష్,ఆర్ఎస్ఐ గోపీచంద్ ఆర్ఎస్ఐ నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ ప్రాంతీయ సదస్సు

**ఇల్లందు, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 – ఏ రీజియన్ – 7 ప్రాంతీయ సదస్సు సోమవారం పట్టణంలోని స్థానిక కళాసి బస్తీలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెవెన్ లోని ఇల్లందు గుండాల వైరా మధిర, ఎర్రుపాలెం లకు సంబంధించిన ఏడు క్లబ్బు లు పాల్గొన్నాయి.గత పది నెలలుగా వాసవి క్లబ్బులు ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ – 7 చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ అవార్డులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ల లో బెస్ట్ క్లబ్. బెస్ట్ బ్యానర్. ప్రజెంటేషన్. బెస్ట్ సర్వీస్ ప్రోగ్రాం. బెస్ట్ స్క్రాప్ బుక్. బెస్ట్ మ్యాన్ మైలేజ్ కేటగిరీలలో క్లబ్బులకు అవార్డులను అందజేశామన్నారు వివిధ క్లబ్బుల నుండి సుమారు 150 మంది వాసవి క్లబ్ సభ్యులు ఈ ప్రాంతీయ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ దాచేపల్లి సీతారాం పరిశీలకులుగా చారుగుళ్ళ శ్రీనివాస్ చిదిరాల లింగయ్య. గౌరిశెట్టి పురుషోత్తంధారా నరసింహారావు గోళ్ళ రాధాకృష్ణ మాశెట్టి వరప్రసాద్. రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ. రీజియన్ సెక్రెటరీ తాటిపల్లి సుబ్బారావు కాన్ఫరెన్స్ చైర్మన్ కందే రమేష్.ఇల్లందు వాసవి క్లబ్



అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్. యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ రామిడి శంకర్ గందే సురేష్.నాగమళ్ళ జయశంకర్.బోనగిరి రమేష్. మేడా రాకేష్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ పల్లెర్ల చంద్రశేఖర్ మైలవరపు బసవయ్య నరేంద్రుల అనుబాబు చందా భద్రం ఓరుగంటి పవన్ మానాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో స్వచ్ఛత అందరి బాధ్యత

### కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ద్వారకామయి కాలనీలో పరిశుభ్రత హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఏ కృష్ణమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్, ఎంహెచ్ఓ అధికారి డాక్టర్ మంజుల, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ద్వారకామై కాలనీలో ప్రధాన రహదారులపై ఉన్న మట్టి కుప్పలు రాళ్ల తీసి, అంతర్గత రోడ్లపై ఉన్న చెత్తను తొలగించి శుభ్రంగా చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులను కోరారు. కాలనీ వాసులు కూడా అవగాహనతో ఉండాలని మన ఇంటినే కాకుండా కాలనీ కూడా శుభ్రంగా ఉంచితే హైదరాబాద్ మొత్తం శుభ్రంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో అర్బన్ ఓటర్లు పెరగాలి


### రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని తెలంగాణరాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్వీప్ కార్యక్రమంపై తెలంగాణరాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోద చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలని సూచించారు. కూడళ్లు, బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, వద్ద పోస్టర్లు, ప్యాంప్లెట్లు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అన్ని విద్యాసంస్థలలో, కాలేజీలలో ఓటరు నమోదు



కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నమోదు కార్యక్రమాలలో గిరిజన ప్రాంతాలలో ట్రైబల్ గ్రూపులలో ట్రాన్స్ జెండర్లు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా గొడిశాల రమేష్



**కరీంనగర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గొడిశాల రమేష్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ టౌన్ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గొడిశాల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్ కి రాష్ట్ర నాయకులకు జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి గారికి మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన ఎంపీ రామ సహాయం

- స్టేషన్ లో జరుగుతున్న నూతన నిర్మాణ పనుల పరిశీలన
- అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ
- క్యాంటీన్ ఏర్పాటుకు హామీ


**ఖమ్మం, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఖమ్మం రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు.రెండు ప్లాట్ ఫాంలపై కలియ తిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు.



మానవత్వం చాటిన ఎంపీ ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించి వస్తుండగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలా పై పడిపోయిన మహిళా ప్రయాణికురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా, ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణికి ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి.ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు కోట్లకు పైనే శ్రీవారి నెలసరి ఆదాయం

## ద్వారక తిరుమల లో హుండి ఆదాయాన్ని లెక్కించిన అధికారులు



**ద్వారక తిరుమల, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అక్టోబర్ నెల హుండీ ఆదాయం మూడు కోట్ల మూడు లక్షల 89 వేల 678 రూపాయలు భక్తులకు కానుకల ద్వారా లభించిందని ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎల్వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. సోమవారం శ్రీవారి హుండీలను తెరిచి లెక్కించగా 33 రోజులు ఉండిగాను మూడు కోట్ల మూడు లక్షల 89 వేల 678 రూపాయలు నగదు గాను 597 గ్రాముల బంగారము ఎనిమిది కేజీల 244 గ్రాముల వెండి కానుక లభించాయని ఈవో తెలిపారు. వీటితో పాటుగా వివిధ దేశాల నగదు నోట్లు హుండీలో లభించాయని ఆయన తెలిపారు. ఆశ్వీయుజ తీరు కళ్యాణ మహోత్సవాలు అనంతరం జరిగిన ఈ హుండీ లెక్కింపు ద్వారకాతిరుమల యూనియన్ బ్యాంక్, శ్రీవారి ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. భారీ భద్రత మధ్య ఈ లెక్కింపు కార్యక్రమం సజావుగా జరిగింది.

# 10 రూపాయల నాణాలు చట్టబద్ధమైనవి

## అడ్డగూడూరు ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రాజేంద్రప్రసాద్



అడ్డగూడూరు అక్టోబర్ 21 (నిఘా న్యూస్): పది రూపాయల నాణాలు చట్టబద్ధమైనవి, వీటిని ప్రజలు రోజు వారి లావాదేవీలకు ఉపయోగించు కోవాలని అడ్డగుడ్డూర్ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ భూక్యా రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కె.నాగార్జున ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పది రూపాయల నాణాలు తీసుకోకుండా ఎవరైనా తిరస్కరిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఇలాంటి వాటిపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండి ఎవరికైనా సందేశాలు, అపోహలు ఉంటే బ్యాంకు తరపున వారికి సలహాలు, సూచనలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ జయప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

ఋఋఋఋఋఋఋఋఋఋఋ–

59

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆత్మీయ సమావేశం

రామసముద్రం అక్టోబర్ 21 (నిఘా న్యూస్) ఆదివారము రాత్రి తిరుపతి గంధమనేనీ శివయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా 1947 నుంచి దాదాపు 88 సంవత్సరాల నుండి చిత్తూరు జిల్లాకు సంబంధించి ఏఐఎస్ఎఫ్ సంస్థల పని చేసినటువంటి ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల



ఆత్మీయ సమావేశముకు హాజరైన సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కె నారాయణ చేతులు మీదుగా మెమెంటోను రామసముద్రం మండలం పెద్దకురపల్లి పంచాయతీ మనే వారి పల్లి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ నాయుడు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ చేతుల మీదగా మెమెంటోనీ ప్రశంస పత్రాన్ని మెడలను అందించారు. హరి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ చదువుకునే సమయంలో 2013 నుంచి 16 వా సంవత్సరం వరకు చిత్తూర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకునిగా పనిచేశానని నాతో పాటు గతంలో సమస్త ఏర్పడినప్పటి నుంచి పనిచేసిన వారందరూ కూడా రావడం జరిగిందని వారిని కలవడం ఆనందంగా ఉందని తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

## ఎస్సై వెంకట సుబ్బయ్య



**రామసముద్రం, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మండలంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు రామసముద్రం ఎస్ఐ వెంకట సుబ్బయ్య సోమవారం తెలిపారు. మండలంలోని ఆర్ కమతంపల్లి రాగిమాను రచ్చ వద్ద పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. సీఐ రమేశ్ ఆదేశాలతో వెంటనే వెళ్లి పేకాట స్థావరం పై దాడులు జరిపి, 8మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. పట్టుబడ్డవారి నుంచి రూ.8,450 సీజ్ చేసి, ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ధర్మపురి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి,తూకం వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చూడాలని,ఎటువంటి ఇబ్బందీ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, మార్కెటింగ్ అధికారులు,నూతనంగా నియమకైన మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలనీ, రుణమాఫీ వర్తించని రైతులకు రుణమాఫీ జరిగేలా చూసే బాధ్యత తనే



స్వయంగా తీసుకుంటానని తెలిపారు. దీని గురించి ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులు 61 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, డైరెక్టర్లు, డి.ఎస్.ఓ. రాజేందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల,అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, మానిటరింగ్ అధికారి సత్యనారాయణ, డి.యం.సివిల్ సప్లై శ్రీకాంత్, తహసిల్దార్ ఎం.డి ఆరిఫుద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో రమేష్, ఏఇఓ శివ, ప్రజాప్రతినిధులు, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కళా ప్రదర్శన

**వరంగల్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్, డిఎం అండ్ హెచ్ ఓ, డ్యాప్కో సహాయ సహకారంతో సోమవారం కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా వరంగల్ రైల్వే స్టేషన్, పోచం మైదాన్ ఉప్పరి అడ్డాలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుంది. రక్షణ లేని సెక్స్ కలుషితమైన రక్తమార్పిడి కలుషితమైన సూదులతో తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భంధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుంది హెచ్ఐవి అంటువ్యాధి కాదు ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుంది సుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ సుఖ వ్యాధులు ఉన్నోళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి మందులు ఉన్నాయి కావున పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చు కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలి. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించడానికి అవకాశముంది కళాకారులు,పాటల ద్వారా, పల్లె



సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలియజేశారు. ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 1097 గూర్చి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం, స్వప్న మాధురి ఐ సి టి సి కౌన్సిలర్ సంపత్ ప్లాన్ ఇంటర్నేషనల్ ఇండియా చాప్టర్ సుధ, నవ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రచార సామాగ్రి పంపకంతో పాటు రక్త పరీక్షలు నిర్వహించారు కళాకారులు. పోలేపాక సందీప్, అర్జున్, కృష్ణం రాజు చిరంజీవి రజిని, పాల్గొన్నారు.

# మేకలు దొంగిలించిన వ్యక్తికి రిమాండ్

**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మేకలు, గొర్రెలను దొంగిలించిన వ్యక్తులను అరెస్టు చేసిన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.అంజిరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 15న రాత్రి సమయంలో పి ఎస్ పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో ఒక ఇంటి ముందు కట్టేసిన అయిదు మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని వాటి యజమాని నాయకపు నాగరాజు పిర్యాదు చేశారు. నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా సోమవారం గూడెం చౌరస్తా దగ్గర నల్లగొండ జిల్లా ఇబ్రహీంపేట్ మండలం, అలీ



నగర్ కు చెందిన సంపంగి వెంకటేష్ (25) ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించగా వీరు అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాకుండా గత మూడు నాలుగు నెలల నుండి యాచారం మంచాల్ మహేశ్వరం, చౌటుప్పల్ ఇబ్రహీంపట్నం నారాయణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా మేకలు, గొర్రెలను దొంగతనం చేసినట్టు నేరాని అంగీకరించినట్టు తెలిపారు. వీరు గతంలో కూడా పలు గొంగతనాల కేసులలో జైలుకు పోయి వచ్చారని వీరి వద్ద నుండి 5 మేకలు ఒక లక్ష నలభై వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# పెద్దపూడిలో పల్లె పండుగ వారోత్సవాలు

- పిఎసిఎస్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభం
- రాష్ట్ర గోకుల్ మిషన్ సౌజన్యంతో ఆడ దూడల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

**పెదపూడి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలంలోని పలు గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. పెదపూడి వెంద్రా సంపర పైన గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన గావించారు అంతేకాకుండా సంపర గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఆడదూడల పథకాన్ని, ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ కేంద్రాన్ని పెదపూడి పి రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ వారోత్సవాలు అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల నిధులు విడుదల చేశారు. అందులో పెదపూడి



మండలం సంబంధించి 3.49 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసారని మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో గ్రామాల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల త్యాగం మరువ లేనిది

## కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద సోమవారంనాడు ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌తో పాటు ఇతర అధికారులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 200 మందికి పైగా పారా మిలిటరీ, రాష్ట్ర






పోలీసులు అమరులయ్యారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు. అమరుల కుటుంబ సభ్యులతో పోలీస్‌కమీషనర్ మాట్లాడి వారి సేవలను కొనియాడారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మురళీ- బాలచంద్ర

## క్లీన్ స్వీప్ దిశగా మురళి - బాలచంద్ర ప్యానెల్


**తిరుపతి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మురళి, బాలచంద్రలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం నిర్వహించగా కౌంటింగ్ ప్రక్రియ సోమవారం అర్ధరాత్రి దాటిన కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఆర్,మురళి, ప్రధాన కార్యదర్శిగా పి.బాలచంద్ర, కోశాధికారిగా జి.చంద్రబాబు భారీ మెజారిటీతో గెలుపొందారు. ప్రతిష్టాత్మకంగా





నిర్వహించిన ఈ ఎన్నికలలో మురళి– బాలచంద్ర ప్యానల్ క్లీన్ స్వీప్ దిశగా పరుగులు పెడుతోంది. ప్రెస్ క్లబ్ లో మెత్తం ఓటర్లు 562 మంది ఉండగా 517 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇందులో అధ్యక్షుడు మురళి 211 ఓట్ల మెజారిటీ సాధించారు. ప్రధాన కార్యదర్శి బాలచంద్ర 161 ఓట్ల మెజారిటీ సాధించారు. కోశాధికారి చంద్రబాబు 137 ఓట్ల మెజారిటీతో ప్యానల్ భారీ మెజారిటీని విజయాన్ని సొంతం చేసుకుంది. ఎన్నికల అధికారి ఆర్ మురళి వీరిని విజేతలుగా ప్రకటించారు. ఆదివారం ఎన్నికలు నిర్వహించగా సోమవారం ఉదయం నుంచి కౌంటింగ్ మొదలైంది. ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులను సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు వీరిని ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో విజయోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా బాణాసంచాలు పేల్చారు. జర్నలిస్టులు అంతా ఐక్యమత్యంతో స్వీట్లు పంచుకొని సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. అధ్యక్షులు: ఆర్ మురళి, ప్రధాన కార్యదర్శి : బాలచంద్ర, కోశాధికారి: చంద్రబాబు

# ఘనంగా వివాహ నిశ్చితార్థం



**అక్టోబర్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** రాయచోటి పట్టణం పిసిఅర్ కన్వెన్షన్ లో సోమవారం రాయచోటి పట్టణం మాసాపేట వాస్తవ్యులు యడం రమేష్ కుమార్తె శ్రావణి,కుమార్ తేజ రాయచోటి పట్టణం లక్ష్మీపురం వాస్తవ్యులు టీచర్ కాలవ సుబ్బారాయుడు కుమారుడి వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా టిడిపి నేత వివాహ నిశ్చితార్థం

## కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి సభ్యులు



**రాయచోటి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** రాయచోటి పట్టణం పిసిఅర్ కన్వెన్షన్ లో సోమవారం రాయచోటి పట్టణం మాసాపేట వాస్తవ్యులు యడం రమేష్ కుమార్తె శ్రావణి,కుమార్ తేజ రాయచోటి పట్టణం లక్ష్మీపురం వాస్తవ్యులు టీచర్ కాలవ సుబ్బారాయుడు కుమారుడుల వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశుధ్యం విషయంలో అలసత్వం తగదు

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** పారిశుధ్యం విషయంలో అలసత్వం తగదని కమిషనర్ మల్లికార్జున శానిటరీ ఇన్స్పెక్టర్లను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని గంగమ్మ దేవాలయం వీధిలోని చెత్త పాయింట్ వద్ద వున్న చెత్తను సందర్శించి వెంటనే సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ద్వారా పాయింట్ ను శుభ్రం చేయించారు. అదేవిధంగా అక్కడ చెత్తను పడకుండా ఒకవేళ చెత్త పడినా వెంటనే దానిని తొలగించాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీని ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ నందు పొడి చెత్త కంబస్టబుల్ వేస్ట్ దాల్మియా ఫ్యాక్టరీ కి పంపు విధానం, అక్కడ వర్మీ కంపోస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొర్రపాడు రోడ్డు నందు గల డంప్ యార్డ్ ను సందర్శించి అక్కడ లెగసీ వేస్ట్ను తొలగించుటకు ఏర్పాటు చేయబోవు మెషినరీని సందర్శించారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: విఆర్డీఎస్




**రాయచోటి, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్డికెఅర్ డిగ్రీ, పిజి కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెహ్రూ యువ కేంద్రం, విఆర్డిఎస్ సంస్థ సంయుక్తంగా స్థానిక ఎస్డికెఅర్ డిగ్రీ ఆండ్ పిజి కళాశాలలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమ శిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు డ్రగ్స్ వల్ల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూఎంతో మంది జీవితాలు మధ్యన్తరంగా ఆగిపోతున్నాయన్నారు. కొన్నిరకాలడ్రగ్స్‌సమూలంగా నిర్మూలించడం లో యువత పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల అధ్యాపకులు నాగయ్య, గీత, అంజలి,శ్రీను కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో భారతదేశం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన మహేష్ వైష్ణవిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ శాలువాతో సత్కరించి అభినందించారు.
– సికింద్రాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):

## నిందితులను సత్వరమే శిక్షించే చట్టాలు రావాలి

- ముత్యాలమ్మ దేవాలయంలో దాడి నిందితుడిపై మహారాష్ట్రలో ఇలాంటివే రెండు కేసులు ఉన్నాయి
- జైల్లో పెడితే బెయిల్ పై వచ్చి మళ్లీ అవే ఘటనలకు పాల్పడటం దారుణం
- కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేష్



**సికింద్రాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ స్టేషన్ రోడ్ గణేష్ టెంపుల్ నుండి శబరిమలకు అయ్యప్ప స్వాములు చేస్తున్న పాదయాత్ర సందర్భంగా సోమవారం గణేష్ టెంపుల్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాల్లో మార్పు రావాలి అని అన్నారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు దేవాలయాల మీద దాడి జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేయడం కాదు. ఇలాంటి ఘటన జరిగినప్పుడు అరెస్టు చేసి జైల్లో ఉంచితే కొన్ని రోజుల్లో బెయిల్ వచ్చి మల్లి ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని దేశంలో ఎవరైనా ఇలాంటి ఘటనకు పాలు పడాలంటే భయపడే విధంగా కఠినంగా శిక్షలు ఉండాలన్నారు. నిందితులకు వెంటనే శిక్ష పడేలా చట్టం చేయాలన్నారు. బిజెపి పార్టీకి లోక్సభలో రాజ్యసభలో కావాల్సిన మెజార్టీ ఉంది చట్టాల మార్పు కోసం బలం సరిపోకపోతే మేము సపోర్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముత్యాలమ్మ దేవాలయం నిందితుడు పై మహారాష్ట్రలో రెండు ఇలాంటి కేసులే ఉన్నాయి. అప్పుడే అతనిపై చర్య తీసుకుని ఉంటే ఇది పునరావృతం అయ్యేది కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బద్రి యాదవ్, నగేష్ యాదవ్, బల్వంత్ రెడ్డి, సదానంద్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన్వితా రెడ్డికి పది ప్రపంచ రికార్డులు

### అందజేసిన ప్రపంచ రికార్డుల ప్రతినిధి లయన్ డా.కెవి.రమణారావు





**హైదరాబాద్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో స్పందనా నృత్యకేళి స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకులు డాక్టర్ నామని రవి కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ట సమన్వితా రెడ్డి తన నడుముకు 25 కేజీల బరువును కట్టుకుని 12నిమిషాల 20 సెకండ్స్ పాటు కుచిపూడి నృత్యాంశాలు రివర్స్ స్కేటింగ్‌లో ప్రదర్శిస్తూ అతిథులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తి తన అత్యుత్తమ ప్రతిభను కనబర్చింది. సమన్వితా రెడ్డిని ఒకేసారి 10ప్రపంచ రికార్డులు సాధించినట్లుగా ప్రపంచ రికార్డుల ప్రతినిధి డాక్టర్ లయన్ కె.వి.రమణారావు ధృవీకరిస్తూ నమోదు ధ్రువపత్రాలను ముఖ్య అతిథులు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొలేటి దామోదర్ గుప్తా, హైదరాబాద్ ఐ/సి డిసిపి సీఎడబ్ల్యూ గిరిరాజు, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఫౌండర్, సీఈఓ డా.సత్యవోలు రాంబాబు, బర్మా చక్రపాణి అడ్వకేట్, భారత్ వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ లయన్ కెవి.రమణారావు, సెరినిటి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్.జంగారెడ్డి, దేవ్ డాన్స్ డైరెక్టర్, ఫౌండర్ ఆఫ్ రిషి దేవ్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ రిషి, ప్రపంచ రికార్డుల సమన్వయకర్త ప్రముఖ నాట్య గురువు డాక్టర్.నామని రవికుమార్, డా.శ్రీకాంత్ గౌడ్ తదితర అతిథుల సమక్షంలో అందజేశారు.

# విద్యా వ్యవస్థలో సంస్కరణలకు త్వరలో శ్రీకారం

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ పిఎల్ కు సన్మానం

**హైదరాబాద్, అక్టోబర్ 21(నిఘా న్యూస్):** రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన విద్యా విధానాన్ని పటిష్టమైన పద్ధతిలో నడిపించడానికి రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పాటు అయిందని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. విద్యా కమిషన్ సభ్యులుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వరరావు నియమితులైన సందర్భంగా ఆయనకు పార్టీ కార్యాలయంలో ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ పి ఎల్ ఎల్ నియమాకంతో విద్యా కమిషన్ కే గౌరవం వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి అయ్యర్ ఎడ్యుకేషన్ వరకు సమూల మార్పులు చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల వారందరికీ సముచిత న్యాయం కల్పించడమే విద్యా కమిషన్ పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన పి.ఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అయ్యర్ ఎడ్యుకేషన్ లో తనకున్న 40 సంవత్సరాల అనుభవాన్ని ఉపయోగించి ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకువస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎం. నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, గోపగాని శంకర్రావు , పల్లె వినయ్ గౌడ్,ఆశప్ప , రమేష్ ముదిరాజ్, మహిళ విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, సర్దార్ వినోద్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు సలీం పాషా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, ఆఫీస్ ఇంచార్జ్ హనుమంత రెడ్డి, నగర ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, నగర నాయకులు రాజు, కాకునూరి సుధాకర్ హనుమంతు గౌడ్ ఇస్మాయిల్ రసూల్, పుష్పలీల, రేఖ తదితరులు పి.ఎల్ విశ్వేశ్వరరావును అభినందించారు.



# నందనవనంలో ఆక్రమ నిర్మాణాల జోరు

- జీ ప్లస్ వన్ లేదా టూ పర్మిషన్ ఆపై నాలుగైదు అదనపు అంతస్తులు
- 60 -100 చదరపు గజాలలో బహుళ అంతస్తుల భవన నిర్మాణం
- నోటీసులు ఇచ్చేందుకు జంకుతున్న జిహెచ్ఎంసి



**అంబర్‌పేట్, అక్టోబర్ 21(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని నందనవనం కాలనీలో నిబంధన విరుద్ధంగా ఆక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న జిహెచ్ఎంసి సర్కిల్ -16 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. కొత్తగా ఏర్పడిన ఈ కాలనీలో కొంతమంది భవన యజమానులు 60-100 చదరపు గజాల లోపు స్థలంలో ఏకంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. జిహెచ్ఎంసి నుంచి జిప్లస్ వన్ లేదా టూ అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నాలుగైదు అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా ఏమాత్రం సెట్ బ్యాక్ లేకుండా తక్కువ స్థలంలో కమర్షియల్ భవనాల నిర్మాణాలు చేపడుతూ పార్కింగ్ స్థలాల్లో సైతం నిబంధనలకు విరుద్ధంగా గదులను, అలాగే పై భాగంలో పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్లకు ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్న వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ముందస్తుగానే భవన యజమానులు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందికి అదనపు అంతస్తులకు, పెంట్ హౌస్‌కు ఇంత చొప్పున డబ్బులు సమర్పిస్తుండడంతో, పౌరులనుండి ఫిర్యాదులు అందిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమ నిర్మాణదారులకు కనీసం నోటీసులు జారీ చేయడానికి సైతం జంకుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఆక్రమ నిర్మాణాలపై భారీగా ఫిర్యాదులు అందితే అక్కడికి వచ్చి సదరు యజమానులకు నోటీసు ఇచ్చి వెళ్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇటీవల ఇదే కాలనీకి చెందిన ఓ ఇంటి యజమాని 60 చదరపు గజాల స్థలంలో జి ప్లస్ వన్ పర్మిషన్ తీసుకుని అదనంగా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని వారు తెలిపారు. అదేవిధంగా ఇదే కాలనీలో మరో బిల్డర్ జి ప్లస్ టూ పర్మిషన్ తీసుకుని నిబంధనలకు సిద్ధంగా సెల్లార్ తీసి అదనంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి నందనవనం కాలనీలో జోరుగా సాగుతున్న ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# విద్యుత్ మరమ్మతులకు 'పవర్' అంబులెన్సులు

### హైదరాబాద్‌లో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, అక్టోబర్ 21(నిఘా న్యూస్):** పవర్ కట్ పై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేసింది.దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తుంది.ఈ స్పెషల్ సర్వీసెస్ వెహికల్స్ లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ,గ్రేటర్ హైదరాబాద్ లో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరు ద్ధరించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.అంబులెన్స్ తరహాలో సీబీడీ (సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్ లలో ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్ లు ఉన్నాయన్నారు.ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామన్నారు.రో జురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్,వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామన్నారు.ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారన్నా రు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజినీర్,ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరి యల్ తో 24 గంటల పాటు సిద్ధంగా ఉంటా రన్నారు.ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయని తెలిపారు.ఈ వాహనాలు ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువ సమయంలో తరలించడానికి,మార్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.టీజీఐఎంఎస్యాప్వారా సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ వాహ నాలను పవర్ అంబులెన్సులు అని పిలవొచ్చునని,ఇవి ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీలను సరిదిద్దడానికి సహాయపడతాయని చెప్పారు.తద్వారా వినియోగదారులకు వేగంగా, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

## ఆలి తిప్పలు నాటికకు ప్రపంచ రికార్డులలో స్థానం

### ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** 2024 అక్టోబరు19,20 తేదీలలో తాడేపల్లిగూడెంలో అంతర్జాతీయ గుర్తింపు (ఐ.ఎస్.ఓ) పొందిన శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు, ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక నిర్వహించారు. ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతర 24 గంటల నిరంతర సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలలో టెక్కలి శ్రీ ప్రజా చైతన్య కళా సమితి వారి ఆలి తిప్పలు వివిధ ప్రపంచ రికార్డులు (అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, టిఎన్ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్,కల్చరల్ టాలెంట్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్)లలో నమోదయింది. ఈ నాటిక రచన మూల తాతయ్య, దర్శకత్వం డి.ఏ. స్టాలిన్ వీరి స్వీయ నటనతో పాటు ఏపి రాష్ట్ర జానపద కళాకారుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ నాయక్, బాల నటుడు గౌడ్ వేదవ్యాస్,దూసి పూర్ణిమ నటించిన పలువురి ప్రశంసలు పొంది ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కారు.అలాగే ప్రజా చైతన్య కళా సమితి సభ్యులు వాడాడ శ్రీనివాస్ కవిత కు, డి పూర్ణిమ పాడిన తెలుగు గొప్పతనం చాటే పాటకు,డి.ఏ.స్టాలిన్ ప్రదర్శించిన (మైమ్) మూకాభినయంకు కూడా ప్రపంచ రికార్డులలో చోటు దక్కింది.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించగా స్థానిక ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతి, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. పార్థసారథి హాజరై కళాకారులకు అచీవ్మెంట్ సర్టిఫికెట్ తో పాటు జ్ఞాపికను అందజేసి దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ అరుదైన అవకాశం దొరకడం పట్ల శ్రీ ప్రజా చైతన్య కళా సమితి అధ్యక్ష, కార్యదర్శులు యు. గణపతి రావు, చిలుకు కృష్ణారావు సమితి ప్రతినిధులు అని శెట్టి చిట్టన్న, బమ్మిడి కృష్ణారావు, ఆర్ రమేష్ కుమార్, ఆర్వి రమణ మూర్తి, ఎం.పద్మనాభరావు, గౌడు మోహనరావు, సాహిత్య సాంస్కృతిక సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు జి వి రెడ్డి మాస్టారు, బి.అయ్యబాబు, ఆకుల ప్రకాష్, తదితర ఉపాధ్యాయులు, కళాకారులు అభినందనలు తెలియజేశారు.

## 15 రోజుల్లో ఫిర్యాదులకు పరిష్కారం

### ప్రజావాణిలో ఆర్డీఓ జయచంద్రా రెడ్డి



**తూప్రాన్, అక్టోబర్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ క్రమంలో దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ అధికారి జయచంద్రా రెడ్డి స్వయంగా స్వీకరించినారు. ఇందులో భాగంగా వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు. వారి సమస్యలను కూలశకంగా పరిశీలించి, పరిష్కార మార్గాలను సూచించారు. 15రోజులలో సమస్యలు పరిష్కరించబడుతుంది అని ఆర్డీవో ఫిర్యాదుదారులకు తెలియజేశారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం తూప్రాన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించు కుంటున్నారని, ప్రజావాణి కార్యక్రమం కోసం మెదక్ కలెక్టరేట్‌కు వరకు దూర బారంతో వెళ్ళవలసిన అవసరం లేదని తూప్రాన్ ఆర్డీఓ తెలిపారు.

# బోడుప్పల్‌లో దేవాలయానికి తాళం

- సొంత ఖాతాలోకి దేవాలయం నిధులు
- ఆలయ కమిటీ ముసుగులో ప్రభుత్వ ఉద్యోగి అక్రమాలు
- ప్రశ్నించిన కాలనీ కమిటీ, ధర్మకర్తలపై దురుసు ప్రవర్తన
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ధర్మకర్త పోన్నం తరుణ్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్



**మేడిపల్లి, అక్టోబర్ 21(నిఘా న్యూస్):** ఆలయ కమిటీ ముసుగులో ప్రభుత్వ ఉద్యోగి అయిన దేవాలయ నిధుల దుర్వినియోగం చేస్తున్నారని శ్రీశ్రీరామాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త పోన్నం తరుణ్ గౌడ్, సాయి మారుతి నగర్ కాలనీ కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ ఆరోపించారు.సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి మారుతి నగర్ కాలనీలోని శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ దేవాలయ నిధుల దుర్వినియోగంపై కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ కాలనీ వాసులతో కలిసి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా విలేకర్లతో పొన్నం తరుణ్ మాట్లాడుతూ కాలనీలోని శ్రీశ్రీరామాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ తన ఇష్టానుసారంగా కాలనీ కమిటీకి ఎలాంటి సమాచారం లేకుండా ఆలయ పూజారులను మారుస్తూ నేడు ఆలయాన్ని పూజలు లేకుండా పూర్తిగా తాళం వేశాడని, అతని వైఖరి పై హిందూ వాదులుగా ఖండిస్తూ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు ఫోన్ చేయగా వెంటనే తీస్తున్నామని చెప్పి ఇప్పటికీ తాళాలు తీయకపోవడం హిందూ ధర్మానికి విరుద్ధమన్నారు. ఆలయ నిర్మాణంలో భాగంగా తన తండ్రి పొన్నం మురళిగౌడ్ అన్నివిధాలుగా చేయుతనిస్తూ తమ సొంత భూమిని ఆలయ నిర్మాణానికి ఇచ్చామని తెలిపారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలలో ఆలయ ధర్మకర్తగా రెండు మూడు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆలయ అధ్యక్షుడు సత్యనారాయణ గతంలో కాలనీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అవకతవకలకు పాల్పడంతో తొలగించడంలో కక్షగా ఆలయ ధర్మకర్త అయిన తమ కుటుంబానికి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పదవిని అడ్డం పెట్టుకొని దేవాలయ బ్రహ్మోత్సవాల పేరుతో ఆలయ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారన ఆరోపించారు. అనంతరం కాలనీ కమిటీ మాట్లాడుతూ దేవాలయానికి సంబందించిన ఆదాయ వ్యయం లెక్కల వివరాలను అడిగితే చెప్పకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆలయానికి సంబందించిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న సత్యనారాయణ గతంలో కాలనీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు చట్ట విరుద్ధంగా దేవాలయానికి సం బందించి సేకరించిన విరాళాలను తన స్వంత ఖాతాలోకి వేసుకున్నాడన్నారు. అతని ప్రవర్తన మార్చుకోవాలని గతంలో కాలనీవాసులు పదవి నుండి తీసివేస్తే దేవాలయ కమిటీ పేరుతో సేకరించిన నిధుల వివరాలు తెలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దుర్వినియోగం చేస్తున్నాడని తెలిపారు.దీనిపై రిటైర్డ్ దేవాదాయ శాఖ అధికారితో ఆదాయ వ్యయాలపై విచారణ చేయిస్తే లక్షల రూపాయల నిధుల తప్పుడు లెక్కలు చూపించి తన స్వప్రయోజనాలకు వాడుకున్నాడని ఆరోపించారు.ఇప్పటికైనా దేవాలయ కమిటీ ఆలయ ఆదాయ విజయాలపై ఖర్చులను చూపెట్టి ఆదాయ వ్యయాల లెక్కలు చూపెట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## జూన్ 2025 నాటికి మూలపేట పోర్టు పూర్తి

### రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం, అక్టోబరు 21 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మాళి మండలం మూలపేట లో నిర్మిస్తున్న పోర్టును 2025 జూన్ నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు తెలిపారు.సోమవారం మూలపేటలో పోర్టు పనులను మంత్రి పున:ప్రారంభించారు.జూన్ 12,2025 నాటికి మొదట షిప్ పోర్టుకు రావాలని నిర్మాణదారులకు చెప్పారు.జిల్లా కలక్టరు స్వప్నిక దినకర్ పుండ్కర్,ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి,సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు జరిగిన పనులు,జరగవలసిన పనులపై సమీక్ష నిర్వహించారు. స్థానికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, నిర్వాసితుల ఇబ్బందులపై చర్చించారు. పోర్టు పనులు చేపడుతున్న విశ్వ సముద్ర సంస్థ మూలపేట పనులు స్థితిగతులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పోర్టు పనులు పూర్తి చేసిన తర్వాత ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com